సాక్షి
గుంటూరు
గురువారం • 6 • జూలై • 2023



అమ్మవారికి ఆషాఢం సారె

నరసరావుపేట రూరల్: ఆషాఢమాసం సందర్భంగా ఇస్సప్పాలెం మహంకాళి అమ్మవారికి ఎమ్మెల్యే సతీమణి, జిల్లా ఉన్నతాధికారుల సతీమణులు సారె సమర్పించారు.



సహకార సంఘాలను ఆధునికీకరించాలి

గుంటూరు వెస్ట్: వ్యవసాయ సహకార సంఘాలను ఆధునికీకరించాల్సి అవసరముందని జేసీ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.



తిరుపతమ్మకు సారె సమర్పణ

పెనుగంచిప్రోలు: ఆషాఢమాసం సందర్భంగా తిరుపతమ్మవారికి బుధవారం హిందూ ప్రచార సమితి ఆధ్వర్యంలో సమరసత సేవా ఫౌండేషన్ వారు సారె సమర్పించి, బోనాలు చెల్లించారు.

న్యూస్‌రీల్


డివిజన్ పరిధిలో పలు రైళ్లు రద్దు

లక్ష్మీపురం: గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో పలు రైళ్లను రద్దు చేయడం జరిగిందని గుంటూరు డివిజన్ సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ బుధవారం వెల్లడించారు. గుంటూరు – కాచిగూడ (17251), గుంటూరు – తిరుపతి(17261), మచిలీపట్నం – ధర్మవరం (17215), సికింద్రాబాద్ – గుంటూరు(17254) రైళ్లు ఈనెల 6వ తేదీన రద్దు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కాచిగూడ – గుంటూరు(17252), తిరుపతి – గుంటూరు (17262), ధర్మవరం – మచిలీపట్నం(17216) రైళ్లు ఈనెల 7వ తేదీన రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ప్రయాణికులు గమనించి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

గుంటూరు డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లు

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల సౌకర్యార్థం సాంబరం, ధన్‌బాద్ – సాంబరం వయా గుంటూరు డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లు కేటాయించినట్లు గుంటూరు డివిజన్ సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ బుధవారం వెల్లడించారు. తాంబరం, ధన్‌బాద్ (06077) రైలు ఈనెల 7న ప్రత్యేక రైలును కేటాయించినట్లు తెలిపారు. ఈరైలు సాంబరం స్టేషన్ నుంచి శుక్రవారం రాత్రి 10 గంటలకు బయల్దేరి ధన్‌బాద్ స్టేషన్‌కు సోమవారం ఉదయం 5.30 గంటలకు చేరుకుంటుందన్నారు. ధన్‌బాద్– తాంబరం (06078) ప్రత్యేక రైలు ఈనెల 11న కేటాయించినట్లు వెల్లడించారు. ఈరైలు మంగళవారం ధన్‌బాద్‌లో మధ్యాహ్నం 3.35గంటలకు బయల్దేరి తాంబరం స్టేషన్‌కు బుధవారం రాత్రి 10 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. ఈరైలు చెన్నై ఎగ్మోర్, సూళ్లూరుపేట, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, గుంటూరు, మిరియాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, మేడ్చల్, కామారెడ్డి, నిజామాబాద్ మీదుగా ప్రయాణిస్తుందని తెలిపారు.

53,538 బస్తాల మిర్చి విక్రయం



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు బుధవారం 49,472 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 53,538 బస్తాల అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగి, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.26,000 వరకు పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాళుకు రూ.10,500 నుంచి 23,000 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ. 10,000 నుంచి రూ. 26,000 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.6,000 నుంచి రూ.14,000 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 16,850 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

హక్కులు, విధులపై అవగాహన అవసరం



నరసరావుపేట రూరల్: ప్రతి విద్యార్థి హక్కులు, విధులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు–2023 నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకొని జీవితాంత కొనసాగించాలన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు అవుతున్నదా లేదా వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. స్టెప్ సీఈఓ పల్లవి, కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వర రావు, కార్యదర్శి మిట్టపల్లి రమేష్, ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నారాతో సంబంధం లేదు

- ఫౌండేషన్ కార్యక్రమాల్లో పాల్గొనవద్దు
- ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలే
- టీడీపీ పల్నాడు అధ్యక్షుడు జీవీ హెచ్చరిక
- చిలకలూరిపేట 'దేశం'లో చిచ్చు తారస్థాయికి...
- గుంటూరు సీనియర్ల ఎత్తుగడతో బాబు, లోకేష్‌లకు షాక్



సాక్షి, ప్రత్యేక ప్రతినిధి: పార్టీ జాతీయ అధ్యక్షుడి ఇంటి పేరు (నారా)తో ఫౌండేషన్ ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తే రాజకీయంగా అన్నివిధాలా కలిసొస్తుందని 'భాష్యం' వేసిన భారీ ఎత్తుగడ బెడిసికొట్టింది. విరాళాల పేరిట పార్టీకి, సేవ అంటూ ప్రజలకు డబ్బులు విరజిమ్మితే మేలు జరుగుతుందనుకుంటే అది కాస్తా తిరగబడింది. కాదు... కాదు... ఉమ్మడి గుంటూరు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు ఆ మేరకు చేయగలిగారు. తమకు రాజకీయంగా పొగ పెడుతున్నారనే అంచనాకు వచ్చిన సీనియర్లు అందుకు తగ్గట్టే వ్యూహాత్మకంగా పావులు కదిపి అధిష్టానం ఆదేశం పేరిట పరోక్షంగా మొన్న ఉయ్యూరి శ్రీనివాస్‌కు, నేడు భాష్యం ప్రవీణ్‌కు చెక్ పెట్టారు. గుంటూరు సీనియర్ల రాజకీయ ఎత్తుగడలకు నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌లకు షాక్ తగిలినట్లేనని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. తంత్రీకొడుకులు తలచిందొకటి కాగా పరిణామాలు తద్భిన్నంగా ఉన్నాయని, దీన్నిబట్టి చంద్రబాబు, లోకేష్‌లు తలపట్టుకోక తప్పదని పార్టీలోని పలువురు సీనియర్లు వ్యాఖ్యానిస్తుండటం పరిశీలనాంశం.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో టీడీపీ చాలాకాలంగా గుంభనంగా ఉంటోంది. కార్యక్రమాలు నిరాసక్తంగా సాగుతున్నాయి. గుంటూరు లోక్‌సభ సభ్యుడు గల్లా జయదేవ్ అసలు కనిపించడంలేదనేది తెలిసిందే. ఇతర సీనియర్ల పనితీరు నిరాశాజనకమని పలుదఫాలు చంద్రబాబు సీరియస్ అయిన సందర్భాలు లేకపోలేదు. ఈ పరిస్థితుల్లోనే కొత్తవారిని ప్రోత్సహిస్తూ సీనియర్లకు చెక్ పెడుతున్నట్లు సంకేతాలు వ్యక్తమయ్యాయి. ఆర్థికంగా స్థితిమంతుల్ని గుర్తించి సేవా కార్యక్రమాల పేరిట వారిని తొలుత ప్రోత్సహించడం ఆ తరువాత రాజకీయంగా వినియోగించుకోవడం బాబుకు ఆనవాయితీ అని ఆ పార్టీ నేతలే గుర్తుచేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ఉయ్యూరి శ్రీనివాస్ అనే ఎన్‌ఆర్‌ఐని గుంటూరులో సేవా కార్యక్రమాల పేరిట ఉసిగొల్పారు. సంక్రాంతి సందర్భంగా చంద్రబాబు పాల్గొన్న కానుకల పంపిణీ కార్యక్రమంలో తొక్కిసలాట జరగడం, ముగ్గురు పేదలు మృతిచెందడం తెలిసిందే. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టికెట్ ఆశిస్తున్న సీనియర్లు పలువురు ఆ కార్యక్రమం సందర్భంగా ఎలా వ్యవహరించారో తెలిసిందే. కారణాలేమైనా ఉయ్యూరి శ్రీనివాస్ ఆ తరువాత దాదాపు కనిపించడంలేదు. లోకేష్ మాట ఇచ్చారని, బాబు ఆశీస్సులు తనకే ఉన్నాయనే ధీమాతో భాష్యం ప్రవీణ్ చిలకలూరిపేట స్థానాన్ని ఆశిస్తూ సేవా కార్యక్రమాలను కొన్ని నెలలుగా కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. పార్టీ భారీఎత్తున విరాళం ఇవ్వడం, ఒంగోలులో మహానాడు జరిగినప్పుడు యడ్లపాడు మండల పరిధిలో పెద్దఎత్తున భోజన సదుపాయాలు ఏర్పాటుచేయడం, శిబిరాలు ఏర్పాటు, పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. తన టికెట్‌కే ఎసరు పెడుతున్నారని కంగారుపడిన మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు తనదైన శైలిలో పావులు కదిపారు. నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారి ద్వారా భాష్యం ఫౌండేషన్ పేరిట కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని,

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు చిలకలూరిపేట నియోజకవర్గంలో నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు, తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జి.వి.ఆంజనేయులు బుధవారం అధికారికంగా ప్రకటన జారీచేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ సంస్థ నిర్వహించే కార్యకలాపాలలో ఎవరూ పాల్గొనవద్దని ఆదేశించారు. ఉల్లంఘించిన వారు ఎంతటివారైనా క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇదిలాఉండగా, ఫేక్ లెటర్ల గురించి కలత చెందవద్దని నారా ఫౌండేషన్ పేరిట బుధవారం పొద్దుపోయాక చిలకలూరిపేటలో ఫ్లెక్సీలు వెలవటం కొసమెరుపు.

తద్వారా పార్టీశ్రేణులకు, ప్రజలకు విభిన్న సంకేతాలు వెళుతున్నాయని చంద్రబాబు, అచ్చెన్నాయుడు, లోకేష్‌ల వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నారనేది సమాచారం. దీంతో రంజాన్ తోఫా ఆగిపోయింది. తన పేరిట కాకుండా 'నారా ఫౌండేషన్'తో కార్యక్రమాల నిర్వహణకు ఎలాంటి అడ్డు ఉండదని భాష్యం ప్రవీణ్ వేసిన ఎత్తుగడను సీనియర్లు దెబ్బతీశారు.

సీనియర్లు కూడబలుక్కునే చేశారా?



ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలువురు సీనియర్లకు రానున్న ఎన్నికల్లో టిక్కెట్లు దక్కవనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అందుకు తగ్గట్టే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. లోకేష్ ఆశీస్సులతో అంటూ పలువురు రంగంలోకి వస్తున్నారనేది గుర్తించిన సీనియర్లు కూడబలుక్కున్నారనేది విశ్వసనీయ సమాచారం. తమ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతున్న నేపథ్యంలో మౌనం మొత్తానికే చేటు తెస్తుందనేది వారి అవగాహనగా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. టీడీపీ జనసేన కలిసి పోటీచేస్తే తెనాలి టికెట్‌పై ఆశలు వదులుకోవాల్సిందేనని ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఇప్పటికే అవగతమైనట్లు ఉంది. టికెట్ ఎలాగైనా సాధించుకోవాలని పోటీలుపడి సత్తెనపల్లిలో కార్యక్రమాలు కొనసాగించిన కోడెల శివరాం, వై.వి.ఆంజనేయులు, శివనాగమల్లేశ్వరరావులకు చంద్రబాబు జెల్ల కొట్టారు. తనను అత్యంత పరుషపదజాలంతో దూషించిన కన్నా లక్ష్మీనారాయణకు సత్తెనపల్లి బాధ్యతలను బాబు అప్పగించారు. ఎంపీగా పోటీచేసి ఓటమిపాలైన రాయపాటికి, ఆయన కుటుంబానికి ఎలాంటి హామీ లేకపోగా, పెదకూరపాడు, గురజాల, వినుకొండ, తాడికొండ, గుంటూరు వెస్ట్ తదితర నియోజకవర్గాల నుంచి కొత్తకొత్త పేర్లు వినిపిస్తుండటంతో సీనియర్లలో కంగారు మొదలైందని పార్టీ వర్గాలు అంటున్నాయి. 'జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, మాజీ మంత్రిగా సీనియర్ అయిన పత్తిపాటి పుల్లారావుకే టికెట్‌పై అనుమానం వస్తున్నప్పుడు రేపు మాకైనా అదే పరిస్థితి దాపురించదనే గ్యారంటీ ఏముంది'. అందుకే అధినేతకు మా ఉద్దేశమేంటో తెలియజెప్పాలనుకున్నాం. లోకేష్‌కు చెక్ పెట్టాలని కూడబలుక్కున్నాం అని సీనియర్ నేత ఒకరు 'సాక్షి'కి చెప్పారు. 'మా వద్ద డబ్బులున్నాయి. సేవల పేరిట ఖర్చుపెట్టేస్తాం. టిక్కెట్ తెచ్చేసుకుంటాం... అంటుంటే మేం సీనియర్లుగా చూస్తూ ఉండిపోవాలా? అందుకే అధికారికంగా 'నారా ఫౌండేషన్' కార్యక్రమాలకు చెక్ పెట్టించాం' అని మరో నాయకుడు అభిప్రాయపడటం గుంటూరు టీడీపీలోని తాజా రాజకీయాలకు అద్దం పడుతోంది.

కొత్తపేటలో భారీ చోరీ

ఓ ఇంట్లో 3 కిలోల బంగారం, 5 కిలోల వెండి ఆభరణాలు, రూ.1.85 లక్షల నగదు అపహరణ



బీరువాను పరిశీలిస్తున్న ఎస్‌ఐ తరంగిణి

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): గుంటూరు నగరం కొత్తపేటలో బుధవారం రాత్రి భారీ చోరీ జరిగింది. కొత్తపేట పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేటలోని మంగళబావి సందులో నివాసం ఉండే సూరినేడి నరసింహారావు, ఆయన కుటుంబ సభ్యులు సాయంత్రం సమయంలో పని నిమిత్తం విజయవాడ వెళ్లారు. తిరిగి రాత్రి 9 గంటల సమయంలో వచ్చి చూసేసరికి తలుపు గడియలు పగులగొట్టి ఉండటం గమనించారు. ఇంట్లోకి ప్రవేశించిన నిందితులు బీరువాలోని సుమారు 3 కిలోల బంగారు ఆభరణాలు, 5 కిలోల వెండి ఆభరణాలు, రూ. 1.85 లక్షల నగదు అపహరించుకుపోయారు. అయితే సాయంత్రం 5 గంటలకు వెళ్లిన బాధితులు, కుటుంబ సభ్యులు రాత్రి 9 గంటలకే తిరిగి వచ్చారు. కేవలం గంటల వ్యవధిలో జరిగిన చోరీ తెలిసిన వారి పనే అయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన కొత్తపేట పోలీసులు సీసీ టీవీ ఫుటేజీ, తదితర అంశాలు పరిశీలిస్తున్నారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించగా, డాగ్‌స్క్వాడ్‌తో పరిశీలన కొనసాగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



తెరిచిఉన్న అల్మరా

జీజీహెచ్‌పై వరాల జల్లు

- అభివృద్ధికి రూ. 3 కోట్లు కేటాయింపు
- 161 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించిన ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు



వైద్యులతో సమావేశమై మాట్లాడుతున్న డాక్టర్ కిరణ్‌కుమార్

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో ఖాళీగా ఉన్న 161 పోస్టుల భర్తీకి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్సులో వరాల జల్లు కురిపించారు. ఆసుపత్రి అభివృద్ధికి రూ. 3 కోట్లు కేటాయిస్తున్నట్లు కృష్ణబాబు వెల్లడించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్‌తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కృష్ణబాబు మాట్లాడుతూ నాట్కో క్యాన్సర్ అభివృద్ధికి నిర్వహణ కోసం కామన్ బ్యాంక్ అకౌంట్ తెరవాలని ఆదేశించారు. ఏపీ మెర్క్ నిధులు దాని నిర్వహణ కోసం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ట్రామా కేర్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న 19 పోస్టులను నిర్ధారించుకుని డీఎంఈ, కలెక్టర్‌కు వివరాలు పంపించాలని ఆదేశించారు. వారి అనుమతులతో సత్వర నియామకాలు చేపట్టాలని సూచించారు. రోగులకు ఇబ్బంది లేకుండా సాధ్యమైనంత త్వరగా ఆసుపత్రిలో నియామకాలు జరిపించాలని ఆదేశించారు.

అవయవమార్పిడి .. గుండె ఆపరేషన్లు

జీజీహెచ్‌లో అన్ని రకాల అవయవ మార్పిడి ఆపరేషన్లు, ముఖ్యంగా కాక్లియర్ ఇంప్లాంట్, మోకీళ్ల మార్పిడి, లివర్‌ట్రాన్స్‌ప్లాంటేషన్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్లు రెగ్యులర్‌గా చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకోసం అవసరమైన నిధులను ఆరోగ్యశ్రీ నుంచి తీసుకునేందుకు అనుమతిస్తూ ప్రతిపాదనలు పంపాలని జీజీహెచ్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో క్యాజువాలిటీ, ఐసీయూలో ఉన్న మరుగుదొడ్ల మరమ్మతులకు, ఇతర వార్డుల్లో ఫ్లోరింగ్, సీలింగ్ మరమ్మతుల కోసం రూ. 62 లక్షలు సరిపోవని డాక్టర్ కిరణ్‌కుమార్ కృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఇందుకోసం దాదాపు రూ. 3 నుంచి రూ. 4 కోట్ల వరకు మరమ్మతుల కోసం కావాలని డాక్టర్ కిరణ్‌కుమార్ కోరడంతో అందుకు అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఏపీ ఎంహెచ్ఐడీసీ ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి సివిల్‌వర్క్స్ పనులకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. ప్రతిపాదనలు వచ్చిన వెంటనే బడ్జెట్ కేటాయిస్తామని కృష్ణబాబు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం రూ.3 కోట్లకుపైగా అనుమతులు ఇవ్వడంపై పలువురు వైద్యులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్‌ను కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ బత్తుల వెంకటసతీష్‌కుమార్, ఆరోగ్యశ్రీ ర్యామ్‌కో డాక్టర్ వడ్డాది వెంకటకిరణ్, ఏడీ నాగేశ్వరరావు, డాక్టర్‌సుధీర్‌బాబు, డాక్టర్ రాధిక పాల్గొన్నారు.

వివాహేతర సంబంధంతోనే హత్య

- ఈనెల 1న ఏటుకూరు సమీపంలో జరిగిన హత్య కేసులో వీడిన మిస్టరీ
- ప్రియుడితో కలిసి పథకం ప్రకారం భర్తను హత్య చేయించిన భార్య
- సహకరించిన మరొకరితో కలిపి ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు



మాట్లాడుతున్న డీఎస్పీ మహబూబ్ బాషా, వెనుక ముసుగులో నిందితులు

నగరంపాలెం: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను తొలగించేందుకు భార్య, ప్రియుడు ఏకమై పథకం రచించారు. హత్యకు సహకరించిన వ్యక్తితో పాటు ఈ కేసులో ముగ్గురిని నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేసినట్లు దక్షిణ సబ్ డివిజన్ డీఎస్పీ మహబూబ్ బాషా తెలిపారు. కలెక్టరేట్ రోడ్‌లోని దక్షిణ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు.

డీఎస్పీ మాట్లాడుతూ ఈనెల ఒకటో తేదీ రాత్రి గుంటూరు రూరల్ ఏటుకూరు పొలాల సమీపాన సాయి ఎస్టేట్స్ ఫ్లాట్స్ వద్ద కృష్ణబాబుకాలనీ మూడో వీధిలో ఉంటున్న షేక్ బాషా అలియాస్ అమీర్‌వలి (30) దారుణ హత్యకు గురయ్యాడు. భర్త మృతిపై భార్య షాహీనా నల్లపాడు పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ ఆదేశాల మేరకు హత్యానేరం కింద కేసు నమోదు చేసి, సీఐ బత్తుల శ్రీనివాసరావు, ఎస్‌ఐ డి.అశోక్ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు ఘటనా స్థలంలో ఏమాత్రం ఆధారాలు దొరక్కుండా జాగ్రత్తపడ్డారు. మృతుని భార్య ప్రవర్తనపై అనుమానాలు వ్యక్తమవడం.. సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ వేగవంతం చేశారు. దీంతో అసలు విషయం బయటపడింది...

పథకం పన్నారిలా..

పదేళ్ల క్రితం షేక్ బాషా అలియాస్ అమీర్‌వలితో షాహీనకు పెళ్లయింది. వీరికి ఇద్దరు పిల్లలు. భర్త లారీలకు రంగులేసే పనులకు వెళ్లేవాడు. భార్య ఏటుకూరు పొలాల్లోని ఎస్టేట్స్ వద్ద ఫ్లాట్స్‌లో ఆయాగా పనిచేస్తుంది. అక్కడే ఆనందపేట ఎనిమిదో వీధిలో ఉంటున్న షేక్ షబ్బీర్ కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఈ క్రమంలో వారి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడి, దాదాపు ఆరు నెలలుగా నడుస్తోంది. అవివాహితుడైన షబ్బీర్ షాహీనాను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. దీంతో అడ్డుగా ఉన్న భర్తను హతమార్చేందుకు ఇద్దరు కలిసి పథకం రచించారు. ఈ క్రమంలో వారిద్దరూ కలిసి బంధువైన నల్లచెరువు 25వ వీధి దర్గా వెనుక ఉంటున్న షేక్ రఫీ సహకారం తీసుకున్నారు. దీంతో రఫీ కొత్త సిమ్ నంబర్‌తో బాషా అలియాస్ అమీర్‌వలితో మాట్లాడేవాడు. తాను లారీల యాజమాని అని, పనులు ఇప్పిస్తానని పరిచయం చేసుకున్నాడు. ఈ క్రమంలో రఫీ, బాషా తరుచూ మద్యం తాగేవారు. ఈనెల ఒకటో తేదీన ముందస్తుగా రచించిన పథకం ప్రకారం బాషాను సాయి ఎస్టేట్స్ పొలాల వద్దకు పిలిచి అతిగా మద్యం తాగించారు. మత్తులో ఉండగా షేక్ షబ్బీర్, రఫీలు కలిసి బాషాను మోటారుసైకిల్ ఫోర్క్ రాడ్, కత్తితో అత్యంత క్రూరంగా హత్య చేసి పరారయ్యారు. మృతుడి భార్య ప్రవర్తనపై అనుమానం రావడం, మృతుడి సెల్‌ఫోన్ కాల్ లిస్ట్ బయటకు తీయడంతో అసలు కథ బయటపడింది. బుధవారం మృతుని భార్యతోపాటు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ద్విచక్ర వాహనం, ఫోర్క్‌రాడ్, కత్తి స్వాధీనం చేసుకున్నారు. సీఐ బత్తుల శ్రీనివాసరావు, ఎస్‌ఐ డి.అశోక్, హెచ్‌సీ కె.సుబ్బారావు, కానిస్టేబుళ్లు షేక్ జాన్‌సైదా, డి.పోతురాజు, కె.వెంకటనారాయణ, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

రైతులకు అవసరమైన చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి



వీడియో సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్: ఖరీఫ్ పంటలు సాగు చేసే భూయజమానులు, కౌలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి క్యాంపు కార్యాలయం నుంచి అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అర్హులైన కౌలు రైతులకు 50 వేలకు తగ్గకుండా సీసీఆర్సీ కార్డులు పూర్తిస్థాయిలో అందజేయాలన్నారు. పంట పెట్టుబడికి బ్యాంకు అధికారులతో రుణాలిప్పించేందుకు సహకరించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో అవసరం మేరకు విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయ శాఖ సహాయకులు రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి ఇబ్బందులను తెలుసుకుని అధికారులకు తెలియజేయాలని చెప్పారు. గ్రామాల్లో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 15 నాటికి అన్ని విభాగాల భవనాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్–2024కు సంబంధించి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం అన్ని నియోజకవర్గాల్లో బీఎల్వోలకు 10 రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. స్థానిక కలెక్టరేట్ నుంచి జేసీ జి.రాజకుమారి, డీఆర్వో చంద్రశేఖరరావు, జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంగళగిరి చేరిన తిరుమల శ్రీవారి పాదాలు

తాడేపల్లిరూరల్: తిరుమల తిరుపతి నుంచి ప్రసిద్ధ స్వయంభూ కాకినాడ భోగి గణపతి పీఠానికి పాదయాత్రగా శ్రీవారి పాదాలు తీసుకు వెళుతున్న పీఠం వ్యవస్థాపక ఉపాసకుడు దూసర్లపూడి రమణరాజు స్వామి బుధవారం మంగళగిరికి చేరుకున్నారు. మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమణరాజు మాట్లాడుతూ భోగియజ్ఞంలో వెలిసిన గణపతి స్వరూపానికి కవచ యజ్ఞంలో భాగంగా 1300 కి.మీ దూరంలో వున్న తిరుమల వెళ్లి పాదయత్రతో కాలి నడక కాకినాడ చేరుతున్నామని, కాకినాడ పీఠంలో శ్రీవారి పాదాల ప్రతిష్ఠ, మహాన్నాభిషేకం, నిత్యాన్నదానం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. నేడు ద్వారకా తిరుమల మీదుగా రాజమహేంద్ర వరం, కోనసీమ ప్రాంతాల నుంచి కాకినాడ వరకు పాదయాత్ర జరుగుతుందని వివరించారు.



అర్చన చేసిన శ్రీవారి పాదాలను చూపిస్తున్న కాకినాడ భోగి గణపతి పీఠం ఉపాసకులు

నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రాధారమణశ్రీ



డాక్టర్ రాధారమణశ్రీని కలిసి అభినందనలు తెలుపుతున్న సీనియర్ అసిస్టెంట్లు, ఏఓ

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎస్.రాధా రమణశ్రీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మొట్టమొదటిసారిగా నర్సింగ్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎస్.రాధా రమణశ్రీని ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చి నియమించింది. గతంలో రాధా రమణశ్రీ గుంటూరు నర్సింగ్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా, కర్నూలు, హైదరాబాద్ నర్సింగ్ కళాశాలల్లో లెక్చరర్‌గా, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించారు. నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందేలా తనవంతు కృషి చేస్తానని డాక్టర్ రాధారమణశ్రీ తెలిపారు.

74 మందికి స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి



కౌన్సెలింగ్‌లో పాఠశాలలను కోరుకుంటున్న ఉపాధ్యాయులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 74 మంది ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి పొందారు. బుధవారం పాత బస్టాండ్ సెంటర్లోని జిల్లా పరీక్ష భవన్‌లో డీఈఓ పి.శైలజ అధ్యక్షతన జరిగిన ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్‌లో భాగంగా స్కూల్ అసిస్టెంట్ విభాగంలో 53 పోస్టులను అర్హులైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతో భర్తీ చేశారు. అదే విధంగా 21 మంది పీఈటీలకు ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల్లో ఉద్యోగోన్నతి కల్పించారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో డీఈఓ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ నిర్మలారాణి, సీనియర్ హెచ్ఎంలు ఆవుల తిరుమలేష్, రమేష్, ప్రసాద్, ఉర్దూ డీఐ షేక్ ఖాసిం, ఐటీ సెల్ సిబ్బంది శివనాగేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు గణితం, ఇంగ్లిష్, భౌతిక, జీవశాస్త్రాలకు ..

ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్‌లో భాగంగా గురువారం ఉదయం 9 గంటలకు గుంటూరులోని జిల్లా పరీక్ష భవన్‌లో స్కూల్ అసిస్టెంట్ గణితం, భౌతికశాస్త్ర, జీవశాస్త్రంతో పాటు మధ్యాహ్నం 2 గంటలకు ఇంగ్లిష్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన ఎస్జీటీ కేడర్ ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డీఈఓ శైలజ తెలిపారు. సీనియార్టీ జాబితాలో ఉన్న ఉపాధ్యాయులు హాజరు కావాలని సూచించారు.

క్లుప్తంగా

రేషన్ బియ్యం స్వాధీనం

నాదెండ్ల: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఇందులో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె. ఈశ్వరరావు, తహసీల్దార్ కె. నాగమల్లేశ్వరరావు, సీఐ ఎ. శ్రీహరిరావు, ఎస్ఐ ఎం. రామచంద్రయ్య, ఎఫ్ఆర్‌వో షేక్ సైదులు, చిలకలూరిపేట సీఎస్‌డీటీ కొండారెడ్డి ఉన్నారు. గణపవరం 1వ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో తూబాడు గ్రామ శివారులో రెండు మినీ ట్రక్కుల్లో 160 బస్తాలు (80 క్వింటాళ్లు) బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, నాదెండ్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బియ్యాన్ని సీఎస్‌డీటీ కె. కొండారెడ్డికి అప్పగించారు.

ప్లాస్టిక్ వేలిముద్రతో ఫోర్జరీ

పట్టుబడిన రేషన్ బియ్యం ఏ రేషన్ డిపో నుంచి తరలిస్తున్నారన్న కోణంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం గణపవరంలోని తొమ్మిది రేషన్ డిపోల్లో విస్తృతంగా తనిఖీలు చేశారు. షాపు నంబర్ 0734041 సంబంధించిన డీలర్ వీరాంజనేయులు వద్ద ఆసక్తి గొలిపే నిజం బయట పడింది. సంబంధిత డీలర్ వద్ద ఎండీయూ ఆపరేటర్ పి. వీరయ్య ప్లాస్టిక్ వేలిముద్రలను స్వాధీనం చేసుకున్నారు. వాస్తవంగా రేషన్ కార్డుదారులకు ఎండీయూ ఆపరేటర్ ఆధ్వర్యంలో రేషన్ పంపిణీ చేయాల్సి ఉంది. అయితే, ఈ సమయంలో ఎండీయూ ఆపరేటర్‌కు బదులు డీలర్ అక్రమ పద్ధతి ద్వారా ఫోర్జరీకి పాల్పడుతున్నాడు. ఈపోస్ మిషన్‌లో ఎండీయూ ఆపరేటర్ నకిలీ ప్లాస్టిక్ వేలిముద్రను వేసి బియ్యాన్ని అక్రమంగా పంపిణీ చేస్తున్నాడు. దీంతో సదరు రేషన్ డీలర్, ఎండీయూ ఆపరేటర్‌పై సెక్షన్ 120బీ, 409, 420 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రభుత్వాన్ని, కార్డుదారుల్ని మోసగిస్తున్న ఇద్దరిపై క్రిమినల్ చర్యలకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీహరిరావు తెలిపారు.

NOTICE TO JDR NO.1
IN THE COURT OF THE HON'BLE 1 ADDL. DISTRICT & SESSIONS COURT : AT : GUNTUR
E.P. No. 1274 of 2020
IN
A.O.P. No. 784 of 2012

Between :
M/s. Shriram Transport Finance Co., Ltd., Guntur, Rep. by it's GPA holder / Authorised signatiory,
Mr. Puranama Venkateswarlu, S/o. Pandu Ranga Rao, Age 39 years, R/o Guntur. .... Petitioner / D.H.R
AND
Dasari Mahesh & Another ... Respondents/J.D.R.1 & 2
To,
Dasari Mahesh, S/o. D. Shivaiah, D.No. 25-17-326/C, Srinivasa Rao Thota, Guntur.
Presently residing at Ramanama Kshetram, Koretipadu, Guntur. .. Respondent / J.D.R. No. 1
Please take notice that the above case i.e., E.P. No. 1274 of 2020 in A.O.P. No. 784 of 2012 is filed against you for civil arrest of both JDRs and the said E.P. stands posted to **13-07-2023** of your appearance i.e. JDR-1, if you fails to appear at 10.30 a.m., on the above date in the above said Hon'ble court either in person or through an advocate said case will be decided exparte in your absence.
(BY ORDER OF THE HON'BLE COURT)
EMANI NAGENDRA PRASED, Advocate,
26-19-58/2, New D.No. 95-21-1006,
3/2, AT Agraharam, Guntur - 522004. Ph: 9490542445

జగనన్న సురక్షతో మేలు



నా పేరు షేక్ కరిమున్నా. మాది తెనాలి. నా భర్త కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందారు. నేను కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ప్రభుత్వం అందించే చేయూత పథకం కోసం క్యాస్ట్, ఇన్‌కాం, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు అవసరం. వాటి కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ అనేకసార్లు తిరిగిన సాధ్యపడలేదు. ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వాటిని పొందగలిగాను.

సులువుగానే సర్టిఫికెట్లు జారీ



ఈ ఫొటోలో కనిపిస్తున్న మహిళ చందు నాగలక్ష్మి. కొల్లిపర మండలం అత్తోట గ్రామం. గతంలో కుల ధ్రువీకరణ కోసం 9కిలో మీటర్ల దూరంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. సర్టిఫికెట్ కోసం సుమారు 15 రోజులు సమయం ఎదురుచూడాల్సి వచ్చేది. అమ్మ ఒడి కోసం సర్టిఫికెట్ ఇవ్వాలి. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇప్పుడు ఎక్కడికక్కడె గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి అన్ని వివరాలు నమోదు చేసుకుని, సరైన ధ్రువపత్రాలు ఇచ్చారు. చాలా సంతోషంగా ఉంది. సీఎం వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు.

సేవల్లో కోహినూరు

'జగనన్న సురక్ష' అర్హులకు మరింత ఊరటనిస్తుంది. అన్ని అర్హతలు ఉన్నా.. సర్టిఫికెట్లు లేకో.. సాంకేతిక కారణం చేతనో పథకాలకు దూరమైన వారికి స్వాంతన కలగజేస్తోంది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఇంటివద్దే విలువైన సర్టిఫికెట్లను ఉచితంగా పొందేలా వీలుకలిస్తోంది. భవితకు రక్ష.. నమ్మకానికి సురక్షగా ఉన్న ఈ పథకంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇంటి వద్దకే ఉన్నతాధికారులు వచ్చి, అడిగి మరీ అర్జీలు పెట్టించి.. వెనువెంటనే ధ్రువీకరణ పత్రాలు చేతికందిస్తుండడంపై ఆశ్చర్యానందం వ్యక్తం చేస్తున్నారు.

- 99శాతం మంది అర్హులకు అందుతున్న సేవలు
- మిగిలిన ఒక్కశాతానికి అందించేందుకు ప్రభుత్వం చర్యలు
- లబ్ధిదారుల ఇళ్లకు అధికారులు
- అర్జీ పెట్టించి.. పరిశీలించి.. అర్హత ఉంటే ధ్రువీకరణ పత్రాలు అందజేత
- కుల, ఆదాయ వంటి 11 ధ్రువీకరణ పత్రాలు అక్కడికక్కడే..
- హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

నూరుశాతం పథకాల లబ్ధి అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం



బాపట్ల జిల్లా పెనుమర్రు గ్రామ సచివాలయంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున(ఫైల్)

గుంటూరు డెస్క్: గతంలో ఏదేని సర్టిఫికెట్, పథకం కోసం అర్జీ పెట్టుకోవాలంటే కిలోమీటర్ల దూరంలోని మండల కేంద్రానికి లేదా జిల్లా కేంద్రానికో వెళ్లాల్సి వచ్చేది. వ్యయ ప్రయాసలకోర్చి అంతదూరం వెళ్లి అర్జీ ఇచ్చినా.. ధ్రువీకరణ పత్రం ఎప్పుడు చేతికొస్తుందో చెప్పలేని పరిస్థితి. మధ్యవర్తుల, కొందరు అధికారుల చేయి తడపందే పత్రం చేతిలో పడేది కాదు. వీటన్నింటినీ మార్చుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా ఇంటి సమీపంలోనే వివిధ ధ్రువీకరణ పత్రాలు అందుకోవడమే కాకుండా.. వివిధ పథకాల సమాచారం తెలుసుకోవడం వంటి ఎన్నో సేవలను దాదాపుగా 99 శాతం మంది పొందుతున్నారు. అయితే అన్ని అర్హతలు ఉండి సర్టిఫికెట్లు లేక పథకాలకు దూరమైన ఆ ఒక్కశాతం మందికి కూడా అందించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని అమలులోకి తెచ్చింది. ఈనెల ఒకటో తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం 31వ తేదీ వరకు కొనసాగనుంది.

ఎంతో తేలిగ్గా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్..



ఈ చిత్రంలో అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న రైతు పేరు కిల్లేటి అల్లాజీ, పల్నాడు జిల్లా కారెంపూడి మండలం, చిన కొదమగుండ్ల గ్రామానికి చెందిన ఈయనకు తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన 50 సెంట్ల సాగు భూమి ఉంది. అల్లాజీ తండ్రి వీరయ్య రెండేళ్ల క్రితం మృతి చెందగా.. ఆ భూమిపై తన పేరిట పట్టాదారు పాసు పుస్తకం పొందడానికి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అవసరమైంది. జగనన్న సురక్ష పథకం కింద వలంటీర్ ఇంటికి వచ్చి సమస్యను గుర్తించి నమోదు చేశారు. ఈ రోజు జరిగిన గ్రామ సభలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు అతనికి ధ్రువీకరణ పత్రం అందించారు. ఇప్పుడు పాస్ పుస్తకం తీసుకుని వైఎస్సార్ రైతు భరోసా సాయం అందుకోవడానికి మార్గం సుగమమయింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రైతు ధన్యవాదాలు తెలిపాడు.

ఇంటి వద్దే కౌలు గుర్తింపు కార్డు పొందా..



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు కస్తూరు నాంచారయ్య, బాపట్ల జిల్లా వేమూరు మండలం బలిజేపల్లి గ్రామానికి చెందిన ఈయన రెండున్నర ఎకరాలు కౌలు పొలం సాగు చేస్తున్నారు. జగనన్న సురక్ష క్యాంపులో కౌలు గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు కౌలు రైతు గుర్తింపు కార్డు ఇచ్చారు. ఈ కార్డు వల్ల రైతు భరోసా పొందడం జరుగుతుందని, సబ్సిడీపై ఎరువులు, పంట నష్టం, పొందడం జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశాడు.

ఇంటివద్దకే వచ్చి పత్రాలు అందజేశారు..



ఈ ఫొటోలో కనిపిస్తున్న మహిళ పేరు గోపు అలివేలు. తెనాలి మారీసుపేటలో నివాసం ఉంటున్నారు. ఈమె కుమారుడికి ఇద్దరు సంతానం. వీరు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటారు. అలివేలు మనవడు గోపు పవన్ సంతోష్ పదో తరగతి చదువుతుండగా.. మనవరాలు చంద్రిక చైత్రలక్ష్మి ఏడో తరగతి చదువుతోంది. ప్రభుత్వం అందించే అమ్మ ఒడి పథకం కోసం క్యాస్ట్, ఇన్‌కం, నేటివిటీ సర్టిఫికెట్లు అవసరం. గతంలో ఈ సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వలంటీర్‌లే తమ వద్దకు వచ్చి అవసరమైన ధ్రువపత్రాలు తీసుకుని సర్టిఫికెట్లను వెంటనే అందజేశారని అలివేలు తెలిపారు. దీనివలన తమకు దరఖాస్తు చేసేందుకు అవసరమైన రుసుము, ప్రయాణ ఖర్చులు తగ్గడమే కాకుండా, సర్టిఫికెట్లు త్వరగా చేతికొచ్చాయని ఆనందం వ్యక్తం చేసింది.

పైసా ఖర్చులేదు...



ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు మూఢావత్ శ్రీరాములు నాయక్. బొల్లాపల్లి మండలం గండిగనుమల గ్రామంలో ఉంటున్నారు. గతంలో నవరత్నాలులో భాగంగా అమ్మఒడి, రైతుభరోసా, వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా వీరి కుటుంబం లబ్ధిపొందింది. నేడు జగనన్న సురక్షలో ఒకేసారి రూపాయి ఖర్చు లేకుండా కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలు పొందారు. గతంలో ఈ ధ్రువీకరణ పత్రాల కోసం కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని, నేడు సురక్ష పథకం వలన తమ లాంటి నిరుపేదలకు లబ్ధిచేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశాడు.

పెదకాకాని శివాలయం అభివృద్ధే ధ్యేయం

- చైర్మన్‌గా అమ్మిశెట్టి శివశంకరరావు
- నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం



నూతన ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఏసీ శ్రీనివాసరెడ్డి

పెదకాకాని: పెదకాకాని భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు అన్నారు. రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు మేరకు 11 మంది పాలకవర్గం సభ్యులతో బుధవారం ఆలయ సహాయ కమిషనర్ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పాలకవర్గ సభ్యులందరూ కలసి చైర్మన్‌గా అమ్మిశెట్టి శివశంకరరావును ఎన్నుకున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా గజ్జల సుబ్బాయమ్మ, కొమ్మూరు శివ రత్నాలు, తోట రవీంద్ర, కారంకి నాగేశ్వరమ్మ, గంగవరపు మల్లేశ్వరరావు, గుమ్మళ్ళ వెంకట్రావు, చీడిపూడి అరుణ, పాలడుగు వెంకటేశ్వరరావు, మందాల జ్యోతి, కాట్రోత్ పార్వతి, ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఆలయ ప్రధాన అర్చకులు కొత్తూరు లక్ష్మీనారాయణ వరప్రసాద్ ఉన్నారు. అనంతరం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శివాలయానికి మరింత పేరు ప్రఖ్యాతలు లభించేలా సేవలు విస్తరించనున్నట్లు చెప్పారు.

పొంచి ఉంది మలేరియా

జాగ్రత్తలు అవసరమంటున్న వైద్యనిపుణులు

గుంటూరు మెడికల్: దోమకాటు ద్వారా సోకే మలేరియాను నిర్లక్ష్యం చేస్తే అది నెలల తరబడి మనిషిని కృంగదీస్తుంది. ఈ వ్యాధిపై అవగాహన కలిగి కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవచ్చు. జూలై దోమలు వృద్ధి చెంది మలేరియా కేసులు పెరిగే అవకాశం ఉంటుంది. ఈనేపథ్యంలో మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కథనం.

లక్షణాలు ఇవే...


ఈ వ్యాధి అనాఫిలిస్ అనే దోమకాటు వల్ల వస్తుంది. చలి, వణుకుతో కూడిన విపరీతమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, మూత్రం మందగించటం, లివర్, కడుపులో నొప్పి, జ్వరం మూడురోజులకొకసారి లేదా రెండురోజులకొకసారి లేదా రోజుమార్చి రోజు వస్తూ ఉండటం ఈ వ్యాధి లక్షణాలు. సరైన వ్యాధి నిర్ధారణ, చికిత్స చేయని పక్షంలో నెలల తరబడి వ్యాధి పీడిస్తుంది. కొందరిలో సెరిబ్రల్ మలేరియా, వైవ్యాక్స్ మలేరియాలు కూడా వస్తాయి. ఈ వ్యాధులు సోకిన వారిలో ప్లేట్‌లెట్స్ తగ్గిపోవటం, కామెర్లు పెరిగిపోవటం, నిమోనియా, ఫిట్స్, మూత్రపిండాలు చెడిపోవటం, స్పృహ కోల్పోవడం జరుగుతుంది. ఈ వ్యాధి మలేరియా ఉన్న వ్యక్తి రక్తం ఎక్కించటం ద్వారా, మలేరియా వ్యాధి ఉన్న వ్యక్తిని కుట్టిన దోమ మనల్ని కుట్టడం ద్వారా సోకుతోంది.



మలేరియా సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసే పోస్టర్లు

నిర్ధారణ ఇలా..

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో మలేరియా నిర్ధారణ పరీక్షలను ఉచితంగా చేస్తున్నారు. రక్తపు పూతలు సేకరించి వ్యాధి నిర్ధారణ జరిగితే క్లోరోక్విన్, ప్రై మాక్విన్ అనే మాత్రలను ఇస్తారు. ఇవి 14 రోజులు ఆపకుండా తప్పని సరిగా వాడాలి. ఈ మందులన్నీ కూడా ఉచితంగానే అందిస్తారు. కొన్ని సందర్భాల్లో వైద్య సిబ్బంది ఇళ్లకు వెళ్లి రక్తపు పూతలు సేకరిస్తారు. పూర్వం కేవలం ఐదు రోజుల మందులు వాడితే నరిపోయేది. కాని న్యూడ్రగ్‌పాలసీ 2012 ప్రకారం తప్పని సరిగా 14 రోజులు వాడాల్సి ఉంటుంది.



జిల్లాలో నమోదైన కేసులు



జిల్లాలో మలేరియా జ్వరం 2021లో 15 మందికి, 2022లో 21 మందికి, 2023 మే 30 నాటికి తొమ్మిది మందికి సోకింది. 2023లో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నాలుగు, డోకిపర్రులో మూడు, ఒకటి, రేవేంద్రపాడు ఒకటి, తెనాలి ఒకటి చొప్పున కేసులు వచ్చాయి. కేసులు నమోదైన గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో దోమల నివారణ చర్యల్లో భాగంగా ఫాగింగ్ , పైరిత్రమ్ స్ప్రే చేయించాం.

– టి.ఎం.కె.సుబ్బరాయణం, జిల్లా మలేరియా అధికారి

దోమకాటు బారిన పడకుండా జాగ్రత్తలు



దోమ కాటు ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ జ్వరాలకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు అందిస్తున్నాం. దోమల ద్వారా మలేరియా సోకతుంది కాబట్టి ఇంటి పరిసరాలలో దోమలు పెరిగేందుకు ఆస్కారం లేకుండా మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. వారానికి ఒకసారి ఇంటిలో నీటి నిల్వలు లేకుండా డ్రై డే పాటించాలి. ఇంటి ఆవరణలో ఖాళీ కొబ్బరి చిప్పలు, కొబ్బరి బోండాలు, పాత టైర్లు , రోళ్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. దోమలు ఇళ్లలోకి రాకుండా నియంత్రించేందుకు ఉదయం, సాయంత్రం వేళల్లో కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి.

– డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు, వైద్య ఆరోగ్య శాఖాధికారి

కేవీ బాలవాటిక- 3లో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులు

గుంటూరు రూరల్: కేంద్రీయ విద్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్న బాలవాటిక- 3లో ప్రవేశానికి ఈనెల 6వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నల్లపాడు విద్యాలయ ప్రిన్సిపాల్ హనీ మెహత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ విద్యా విధానం- 2020ని అనుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 25 కేంద్రీయ విద్యాలయాలను కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ పైలట్ ప్రాజెక్ట్‌లుగా ఎంపిక చేసిందన్నారు. గుంటూరు జిల్లాలో నల్లపాడు కేంద్రీయ విద్యాలయం షిఫ్ట్- 1, తెనాలి విద్యాలయను ఎంపిక చేసినట్లు చెప్పారు. జూలై 6వ తేదీ నుంచి 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. చిన్నారి 31 మార్చి 2023 నాటికి ఐదేళ్లు నిండి, 6 సంవత్సరాలు దాటకుండా ఉండాలని చెప్పారు. ఈ ఏడాది బాలవాటిక- 3లో చేరిన చిన్నారులు వచ్చే ఏడాది 1వ తరగతికి ప్రమోట్ చేయబడతారన్నారు. జూలై 29 నుంచి తరగతులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదుల్లో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

సాక్షి Smart Economic Display

పద్య శాసనం పరిశీలన

అద్దంకి: తొలి తెలుగు పద్య శాసనాన్ని చారిత్రకారులు పరిశీలించినట్లు శాసన పరిశోధకుడు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి బుధవారం తెలిపారు. ప్రముఖ చారిత్రక పరిశోధకుడు ప్లీచే ఇండియా ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సందర్శించారు. తొలి తెలుగు పద్య శాసనం అద్దంకిలో లభించడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. అందులోని సారాంశాన్ని చంద్రమౌళి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

తాడేపల్లిలో 59.4 మిల్లీమీటర్ల వర్షం



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు జిల్లాలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు అత్యధికంగా తాడేపల్లి మండలంలో 59.4 మిల్లీ మీటర్లు వర్షం పడగా, అత్యల్పంగా తుళ్లూరు మండలంలో 1.2 మి.మీ. పడింది. సగటున 14.1 మి.మీ. వర్షపాతం నమోదైంది. వివరాలు.. కొల్లిపర మండలంలో 38.4 మి.మీ., మంగళగిరి 35.8, దుగ్గిరాల 28.8, తెనాలి 16.8, ప్రత్తిపాడు 14.2, చేబ్రోలు 12.4, పొన్నూరు 10.4, గుంటూరు తూర్పు 7, వట్టిచెరుకూరు 6.6, ఫిరంగిపురం 6.2, పెదకాకాని 5, కాకుమాను 4.4, పెదనందిపాడు 3.6, గుంటూరు పశ్చిమ 2.4, తాడికొండ మండలంలో 1.8 మి.మీ. చొప్పున వర్షం పడింది. జూలై మాసంలో 5వ తేదీ వరకు సాధారణ వర్షపాతం 26.6 మి.మీ. పడాల్సి ఉండగా, ఇప్పటి వరకు 61.9 మి.మీ. వర్షపాతం నమోదైంది. మరో మూడు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ డైరెక్ట్ డిప్, ఒకే సం॥లో ఇంటర్, 3సం॥ రాలలో BSc, BCom, BA లకై సంప్ర॥ శ్రీసత్యసూర్య కాలేజీ, 4/18 బ్రాడీపేట, గుంటూరు ☎ 9346448079, 6301885302

■ B.Sc. Agriculture & Rural Development - 4 Years. Eli. : Inter Bi.Pc / Diploma In Agri. Recog. by UGC, Krishna University & Govt. of A.P.- in Vijayawada - (C). : 99125 67659, 84658 74867

■ ఇంటర్ ఫెయిలా! చింతించవద్దు. Join A.P. Govt, Recognised Board for Intermediate. Exams October - 2023. (C) : 95813 84578, 90636 15623

DISTANCE EDUCATION

■ ఓపెన్ 10th, ఇంటర్ మరియు BA, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA, ITI లకు పాస్ గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

REAL ESTATE

PLOT FOR SALE

■ 5 సెంట్లు కేవలం 1,50,000లు మాత్రమే, మహాగణి మొక్కలతో, వినుకొండ దగ్గరలో. ఫోన్ : 6304823691

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ బంగారము బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 81818 97978

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) ✆ 945 945 3338

WANTED

■ రాజధాని రైతుబజారులో పనిచేయుటకు వర్కర్స్ (స్త్రీ/పు కావలెను. జీతం: స్త్రీలకు-10వేలు, పురుషలు-12వేలు. వ:18-35సం॥లోపు. సంప్ర॥ NRTస్టేడియం ప్రక్కనందు, కృష్ణనగర్ సబ్‌స్టేషన్ Opp ☎ 8008984078

■ నైట్ డ్రైవర్స్ కావలెను. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండవలెను. జీతము: రూ.11000/-లు ఇవ్వబడును. సంప్రదించగలరు. ఫోన్: 92487 22282

■ గుంటూరులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ కావలెను. విద్యార్హత: 8వ తరగతి చదువుకొని ఉండవలెను. జీతం: రూ॥ 10,000/- వరకు ఇవ్వబడును. ఉచిత భోజనము, వసతి కల్పించబడును. మాస్టర్‌మైండ్స్, 3/11 బ్రాడీపేట, గుంటూరు. ఫోన్: 89784 80430

■ క్లాసు ఇంఛార్జ్‌లు, హాస్టల్ ఇంఛార్జ్‌లు, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 10,000/- నుండి 18,000/- వరకు ఇవ్వబడును. ఉచిత భోజనము, వసతి కల్పించబడును. విద్యార్హతలు: ఇంటర్, డిగ్రీ, వయస్సు: 23+ పనిచేయు స్థలం: మాస్టర్ మైండ్స్, 3/11 బ్రాడీపేట, గుంటూరు. ఫోన్: 89784 80435

■ నరసరావుపేట ఆయుర్వేద మందుల తయారి కంపెనీలో పనిచేయుటకు స్త్రీలు కావలెను. విద్యార్హత నియమము లేదు. మందులు మార్కెట్ చేయుటకు రిప్రజెంటేటివ్ కావలెను. 94414 72217

■ లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: Inter to Degree. జీతం: 7000/- to 12000/-. Time: 9:30am to 5:30pm. అడ్రస్: RTC బస్టాండ్ దగ్గర, గుంటూరు. 7671080354

■ Tally నందు అనుభవం కలిగిన వారు 10th క్లాస్ చదివిన గుమస్తా మరియు ముఠావాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 8142842888, 8712346578

■ మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. కాల్ చేయండి. 95736 33520, 90596 33520.

■ 10th ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్న వారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీలలో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీస్ వర్క్. 9963255441

■ మా సంస్థ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: 10th/ఇంటర్, శాలరీ: 7000 - 10,000, వయస్సు: 18+, సంప్ర॥ గుంటూరు వారితోట, 4వలైను, గుంటూరు. 8500486125

■ గుంటూరు RTC బస్టాండ్ దగ్గరలోని షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ మరియు ఆఫీస్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. మంచిజీతం సంప్ర॥ ☎ 9160241177

■ తెనాలి మరియు గుంటూరు Meesho లాజిస్టిక్‌లో పనిచేయుటకు టూవీలర్ కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. జీ: 20000-25000 ☎ 8978022224, 7386214432

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్ డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్ ఇన్సూరెన్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్, ఫిక్స్‌డ్ శాలరీ+ఇన్సెంటివ్స్ మార్కెటింగ్ & రిటైర్డ్ పర్సన్‌కి ప్రాధాన్యత. 9949839400

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. 88854 86421.

■ జాబ్స్ : డైలీ పేమెంట్ 400/- మార్కెటింగ్ బాయ్స్ కావలెను. సెక్యూరిటీ గార్డులు, ఆయాలు, టెలికాలర్లు కావలెను. ✆ 89853 83633 / 89855 97933

■ నరసరావుపేట: ప్రముఖ అగ్రికల్చర్ ఇంప్లిమెంట్ సంస్థ నందు పనిచేయుటకు లేడి టెలికాలర్స్ & జూనియర్ అకౌంటెంట్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫోన్ : 7447374474

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, భార్యభర్తలు, డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ఎడిషన్ రూ.475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
గుంటూరు 97030 13015 97034 67843 92904 02000

